# పిల్లల కొవిడ్-19 వ్యాక్సిన్‌లు తల్లిదండ్రులు/సంరక్షకులు వేటిని విధిగా తెలుసుకోవాలి

**COVID-19 వ్యాక్సిన్ 6 నెలలు లేదా అంతకన్నా ఎక్కువ వయస్సు ఉన్నవాళ్లకి అందుబాటులో ఉంది.**

## పిల్లలకు వ్యాక్సిన్ ఎందుకు వేయాలి?

మహమ్మారి ప్రారంభమైనప్పటి నుంచి, అమెరికాలో 15 మిలియన్‌లకు పైగా పిల్లలకు కొవిడ్-19 వచ్చింది. కొత్త కొవిడ్-19 వేరియెంట్‌లు పెరగడం వల్ల యువత కొవిడ్-19 వల్ల ఆసుపత్రిలో చేరడం పెరుగుతోంది.

యువతలో కొవిడ్-19ని నిరోధించడంలో ఈ వ్యాక్సిన్ బాగా పనిచేస్తున్నట్లుగా వైద్య అధ్యయనాల్లో రుజువైంది. కొవిడ్-19 వల్ల తీవ్రంగా అస్వస్థతకు గురికావడం, ఆసుపత్రిలో చేరడం, లేదా మరణించే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి.

యువత మరియు కుటుంబాలతో వ్యాక్సిన్‌ల గురించి ఎలా సంభాషించాలనే దానిపై చిట్కాల కొరకు ఈ వ్యాక్సిన్‌ల గురించి మాట్లాడటానికి గైడ్ ని చూడండి.

## నా బిడ్డకు వ్యాక్సిన్‌ని ఎలా ఇవ్వవచ్చు?

18 సంవత్సరాల వరకు వయస్సు ఉన్న పిల్లలకు సిఫారసు చేసిన అన్ని వ్యాక్సిన్‌లను వాషింగ్టన్ స్టేట్ ఉచితంగా అందిస్తుంది. మీ బిడ్డ శిశు వైద్యుడు లేదా రెగ్యులర్ క్లినిక్ వద్ద కొవిడ్-19 వ్యాక్సిన్ ఉన్నదా అని అడగండి.

ఇప్పటికే హెల్త్ కేర్ ప్రొవైడర్ లేని కుటుంబాలు హెల్త్ కేర్ ప్రొవైడర్, క్లినిక్, లేదా ఇతర ఆరోగ్య వనరులను కనుగొనడానికి **1-800-322-2588** వద్ద **Help Me Grow WA Hotline** కు కాల్ చేయవచ్చు, లేదా **ParentHelp123.org** కు వెళ్లండి. ఈ సర్వీస్ ఉచితం మరియు భాషా సాయం లభ్యమవుతుంది.

మీరు **VaccineLocator.doh.wa.gov** కూడా సందర్శించవచ్చు, మీకు దగ్గరల్లో ఉన్నపిల్లల వ్యాక్సిన్ ప్రదేశాల జాబితా చూడటానికి ఫిల్టర్‌ని ఉపయోగించవచ్చు.

## ఇది ఇంటి వద్ద ఎలా సాయపడగలదు

కొవిడ్-19 వ్యాక్సిన్ వ్యాధి నుంచి మీ పిల్లలను సంరక్షించగలదు, అంటే ఇండోర్ సమావేశాలు నిర్వహించడం లేదా హాజరుకావడం సురక్షితం అని అర్థం



వ్యాక్సిన్‌లు ఇవ్వడం వల్ల పిల్లలు సురక్షితంగా ఉండటానికి సాయపడుతుంది మరియు ఇంటిలోని కుటుంబసభ్యులను సంరక్షిస్తుంది.

కుటుంబాలు తమ అత్యుత్తమ సంరక్షణ కొరకు సిఫారసు చేసిన ఇతర భద్రతా చర్యలను పాటించడం కొనసాగించాలి

## పిల్లలు ఏ వ్యాక్సిన్‌ని పొందాలి?



పిల్లలందరూ కనీసం రెండు మోతాదులు తీసుకోవాలని సిఫారసు చేయబడుతోంది, అప్‌డేట్‌గా ఉండటానికి అదనపు మోతాదులను పరిగణించాలని సిఫారసు చేయవచ్చు.

- **6 నెలలు - 4 ఏళ్ల వయస్సు** పిల్లలు 3 డోసుల Pfizer ప్రాథమిక శ్రేణి లేదా 2 డోసుల Moderna ప్రాథమిక శ్రేణి వ్యాక్సిన్లు పొందవచ్చు
- **5-11 ఏళ్ల వయస్సు** పిల్లలకు 2 డోసుల ప్రాథమిక శ్రేణి పొందవచ్చు
- **12-17 ఏళ్ల వయస్సు** పిల్లలకు 2 డోసుల ప్రాథమిక శ్రేణి పొందవచ్చు




2-డోసుల శ్రేణి స్వీకరించినప్పటికీ, ఒక మాదిరిగా లేదా తీవ్ర స్థాయిలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న పిల్లలు వారి రెండవ డోసు తీసుకున్న 28 రోజుల తర్వాత, అదనపు ప్రాథమిక డోసు తీసుకోవాలి మరియు 5 ఏళ్ల కన్నా ఎక్కువ వయస్సున్న పిల్లలందరూ బూస్టర్ డోసు తీసుకోవాలి. భవిష్యత్తులో ఇతర గ్రూపుల కొరకు అదనపు మోతాదులను సిఫారసు చేయవచ్చు.

**ప్రశ్నలకు సమాధానం పొందడానికి**

**సందర్శించండి: VaccinateWA.org/kids**

కాల్ చేయండి: **1-833-VAX-HELP** (1-833-829-4357), **# ప్రెస్ చేయండి**

భాషాపరమైన సహాయం అందుబాటులో ఉంది.

**Vaccinate WA**

**CovidVaccineWA.org**

## కొవిడ్-19 వ్యాక్సిన్ నిజంగా నా బిడ్డకు ప్రమాదకరమైనదా?

పెద్దవారితో పోలిస్తే తక్కువమంది పిల్లలకు కొవిడ్-19 సోకినప్పటికీ, పిల్లలు:

- కొవిడ్-19 కలిగించే వైరస్ సంక్రామ్యత కలగవచ్చు
- కొవిడ్-19 వల్ల అస్వస్థతకు గురికావడం లేదా మరణించవచ్చు
- ఇతరులకు కొవిడ్-19ను వ్యాప్తి చెందించవచ్చు.
- కొవిడ్-19 వల్ల "లాంగ్ కొవిడ్" లేదా MIS-C అని పిలిచే ప్రమాదకరమైన ఇన్‌ఫ్లమేటరీ వ్యాధి వంటి తీవ్రమైన సంక్లిష్టతలు రావొచ్చు

ఈ జనాభాలో వ్యాక్సిన్ చాలా తక్కువ దుష్ప్రభావాలను చూపించింది, ఇది వారిని వ్యాధి నుంచి బాగా కాపాడింది వ్యాక్సినేషన్ ప్రయోజనాలు కొవిడ్-19 వల్ల కలిగే ప్రమాదాన్ని మించి ఉంటాయి.

## వ్యాక్సిన్ నా బిడ్డకు సురక్షితమైనదా?

అవును, వ్యాక్సిన్ పిల్లలకు సురక్షితమైనదిగా పరిగణించబడింది. యువతలో వ్యాక్సిన్‌ల వైద్య అధ్యయనాల్లో ఎలాంటి తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు గుర్తించలేదు. అధ్యయనాలు కొనసాగుతున్నాయి, ఏవైనా ప్రమాద హెచ్చరికలను ముందస్తుగానే తెలుసుకోవడానికి అమెరికాకు అత్యంత బలమైన వ్యాక్సిన్ భద్రత వ్యవస్థలున్నాయి.

## వ్యాక్సిన్ వల్ల పిల్లల్లో సాధారణ దుష్ప్రభావాలు ఏమిటి?

వ్యాక్సిన్ దుష్ప్రభావాల కంటే కొవిడ్-19 సోకిన పిల్లలకు ఉండే ఆరోగ్య ప్రమాదాలు చాలా ఎక్కువగా ఉంటాయి.

ఇతర చాలా వ్యాక్సిన్‌లవలే, చేయి నొప్పి, అలసట, తలనొప్పి, మరియు కండరాలు నొప్పి వంటివి అత్యంత సాధారణ దుష్ప్రభావాలు. ఈ లక్షణాలు సాధారణంగా తేలికపాటివిగా ఉంటాయి.

వైద్య అధ్యయనాల్లో (ఇంగ్లిష్ మాత్రమే) ఎక్కువ మందిపిల్లలు మొదటి మోతాదు తరువాత కంటే రెండో మోతాదు తరువాతే దుష్ప్రభావాలను నివేదించారు. దుష్ప్రభావాలు తీవ్రతలో తేలిక నుంచి ఒక మాదిరిగా ఉంటాయి, వ్యాక్సినేషన్ తరువాత రెండురోజుల్లోపు చోటు చేసుకుంటాయి, మరియు చాలావరకు ఒకట్రెండు రోజుల్లో అదృశ్యమవుతాయి.

## పిల్లలు తమ అపాయింట్‌మెంట్ కొరకు ఏమి తీసుకొని రావాలి?

చాలా సందర్భాల్లో, 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ఎవరికైనా వ్యాక్సినేషన్ కొరకు తల్లిదండ్రులు మరియు సంరక్షకులు సమ్మతిని అందించాల్సి ఉంటుంది. వారు సమ్మతి తెలియజేయాల్సిన వ్యాక్సిన్ లొకేషన్ గురించి వారు అడగాలి.

క్లినిక్‌లు మీ బిడ్డ ID, బీమా కార్డు, లేదా Social Security number(సోషల్ సెక్యూరిటీ నెంబరు) అడగవచ్చు, అయితే మీరు ఇవ్వాల్సిన అవసరం లేదు.

వ్యాక్సిన్ పొందడానికి పిల్లలు అమెరికా పౌరులై ఉండాల్సిన అవసరం లేదు. వ్యాక్సిన్ కేంద్రాలు ఎవరి ఇమిగ్రేషన్ స్థితి కొరకు అడగలేవు. వ్యక్తిగతమైన డేటాను ప్రజారోగ్యపరమైన ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగిస్తారు.

## నాకు మరిన్ని ప్రశ్నలున్నాయి. నేను ఎక్కడకు వెళ్లవచ్చు?

**VaccinateWA.org/kids** వద్ద మరిన్ని ప్రశ్నలకు సమాధానాలను కనుగొనండి. మీ బిడ్డ రెగ్యులర్ హెల్త్ కేర్ ప్రొవైడర్‌తో కూడా మీరు మాట్లాడవచ్చు.

Washington State Department of Health

DOH 825-013 November 2022 Telugu

ఈ డాక్యుమెంట్‌ను మరో ఫార్మెట్‌లో అభ్యర్థించడానికి, 1-800-525-0127 కు కాల్ చేయండి. బధిరులు లేదా వినటం కష్టంగా ఉండే వినియోగదారులు, దయచేసి 711 (Washington Relay) కు కాల్ చేయండి లేదా civil.rights@doh.wa.gov కు ఇమెయిల్ చేయండి.